



రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుసే కేటాయించుకోగలమని, కావున రెవెన్యూ వసూళ్లపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శనివారం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని, వారి దైనందిన పురోగతిపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శరత్, శ్రావణ్, లోక నాథం, కార్తీక్ రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.



మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

'బీట్ ద హీట్' కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్



మొక్క నాటుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నగరంలోని రిత్విక్ ఎన్ క్లేవ్‌లోని వాటర్‌ట్యాంక్ పార్కులో శనివారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్, నగర కమిషనర్ నందన్, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానికులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మూడోశనివారం స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రభుత్వం పర్యావరణ హితం కోసం ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారం బీట్ ద హీట్ పేరుతో వేసవి ఉష్ణోగ్రతలను తగ్గించుకోవడం, ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మెప్మా ఆధ్వర్యంలో 10 వేల కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జాషువా, కార్పొరేషన్ అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూఫ్ టాప్ గార్డెన్లు పరిశీలన

నగరంలోని పొదలకూరురోడ్డు లేక్‌వ్యూకాలనీలో గల ప్రైవేటు ఉపాధ్యాయురాలు నీరజ ఇంటిని కలెక్టర్ ఆనంద్ సందర్శించారు. ఇంటి వరండాలో, మిద్దెపైన కూరగాలు, పండ్లు, పూలు మొదల్కైన మొక్కలను పరిశీలించి నీరజ కుటుంబసభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలను ఎలా పెంచుతున్నారు? ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి... ప్రతిరోజూ ఎంత సమయం కేటాయిస్తున్నారు. మొదల్కైన వివరాలను నీరజను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. మెప్మా పిడి రాధమ్మ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వసతులతో నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కషి చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం నగరంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ బ్లాక్‌ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ఫిజియోథెరపీ ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఆసుపత్రిలో పలు విభాగాలను పరిశీలించారు.కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తాను బాధ్యతలు చేపట్టినప్పుడు వేస్ట్ డిస్పోజల్ సమస్య వుందని, దానిని కూడా పరిష్కరించినట్లు చెప్పారు. ఆసుపత్రి అభివద్ధి కమిటీని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు, మొగరాల సురేష్, ఇన్‌చార్జి సూపరి ంటెండెంట్ డాక్టర్ నరేంద్ర, వైద్యులు మస్తాన్‌బాషా, గోవిందు, గీతాదేవి, ఫిజియోథెరపీ వైద్యులు జాహ్నవి, లహరి, ఎం ఎస్తేర్, పద్మ, వినయ్‌కుమార్, స్పందన పాల్గొన్నారు.



బోరుకు మరమ్మతులు చేయరూ..

ప్రజాశక్తి - సైదాపురం : మండల కేంద్రంలోని రాపూరు- పొదలకూరు క్రాస్ రోడ్డు బస్సు షెల్టర్ సమీపంలోని చేతిపంపు బోరు పనిచేయక ప్రయాణికులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వెంటనే బోరుకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.ఆర్ డబ్ల్యుఎస్,ఏఈ మనోజ్ కుమార్, మాట్లాడుతూ పరిశీలించి మంగళవారం మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు.

సార్వత్రిక సమ్మె వాయిదా

20న నిరసన ర్యాలీలు - కార్మిక సంఘాలు వెల్లడి



మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా , ఇండియా పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 20వ తేదిన కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేయడమైనది, అదే రోజు జిల్లా వ్యాప్తంగా కార్మిక సంఘాలు సంయుక్తంగా నిరసన ర్యాలీలు నిర్వహించాలని కార్మిక సంఘాల జిల్లా నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల జిల్లా నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మే నెల 20న సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నాయని, తిరిగి జూలై 9వ తేదిన నిర్వహించనున్నట్లు తెలిపారు. 20న జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజ కవర్గాలలో నిరసన ర్యాలీలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఆరోజు ఉదయం 10 గంటలకునెల్లూరులోని గాంధీబొమ్మ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ ఉంటుందని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు రాంబాబు, ఏఐఎఫ్టియు న్యూ జిల్లా నాయకులు యానాదయ్య ఉన్నారు.

రాజకీయ ప్రత్యర్థులు తారసపడ్డ వేళ..!

మాలకొండలో ఆసక్తికర సన్నివేశం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : గత సాధారణ ఎన్నికలలో ఢీ అంటే ఢీ అని చెరో పార్టీ నుండి పోటా పోటీగా తలపడిన ప్రత్యర్థులు అకస్మాత్తుగా ఎదురైతే.. మండలంలోని మాలకొండలో శనివారం ఇదే జరిగింది. 2024 సాధారణ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగి ఎంఎల్ఎగా విజయం సాధించిన ఇంటూరి నాగేశ్వరరావు, వైసిపి నుండి పోటీ చేసి ఓటమిపాలైన బుర్రా మధు సూదన్ యాదవ్‌లు మాల కొండస్వామి జయం తోత్సవం సందర్భంగా శనివారం కొండపై ఆక స్మాత్తుగా ఎదురయ్యారు. ఈ నేపథ్యంలో ఇరువురు చిరునవ్వుతో ఏం..మిత్రమా బాగున్నావా.. అంటూ ఆప్యా యంగా పలకరించుకున్నారు. వారిద్దరూ కరచాలనం చేసుకోవడం అక్కడి చూపరులను ఆకర్షించింది. ఆ చుట్టుపక్కల వందల మంది ఇరు పార్టీల అభిమానులు ఈ సంఘటనను ఎంతో ఆసక్తిగా తిలకించారు.



ఎంఎల్ఎ ఇంటూరి, వైసిపి ఇన్‌ఛార్జి 'బుర్రా' కరచాలన దృశ్యం

బిపిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు

రక్తపోటు (బిపి)పై పిహెచ్‌పిలుఅవగాహన పెంపొందించుకోవాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవి రమణయ్య పేర్కొన్నారు.శనివారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన వరల్డ్ బిపి డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.ఎం.విరమణయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతిసంవత్సరం బీపీపై అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. 2025 సంవత్సరానికి థీమ్ "మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి" అని తెలిపారు. ఒత్తిడి, యాంత్రిక జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం, నిద్రలేమి, వంశపారంపర్య కారణాలు బిపికి దారితీస్తాయని తెలిపారు.ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అది హదయ సంబంధిత సమస్యలకు కారణమవుతుందన్నారు. కార్యక్రమం అనంతరం డా.ఎంవిఆర్‌ను పీ.హెచ్.పీ నాయ కులు శాలువాతో, పూలమొక్కతో ఘనంగా సన్మానించారు. శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు, ఖాజావలి, రాఘవులు, శంకర్రావు, పెంచలయ్య, శివకుమార్, లక్ష్మీరెడ్డి ఉన్నారు.



'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర'..లో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం చేపడుతున్న "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ సంరక్షణ కోసం మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో 'బీట్ ది హీట్' అంశంపై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా మొక్కలను నాటి సంరక్షించే చర్యలను శనివారం చేపట్టారు. స్థానిక 27 వ డివిజన్ రిత్విక్ ఎన్ క్లేవ్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, రూరల్ నియోజకవర్గం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలతో కలిసి కమిషనర్ నందన్ పాల్గొని వారి మాతమూర్తుల పేరిట మొక్కలను నాటారు. అనంతరం కమిషనర్ అందరిచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.స్థానిక కార్పొరేటర్ మురహరి, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, టౌన్ ప్లానింగ్ సి.పి హిమబిందు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ ఉన్నారు.




ఎస్పి కార్యాలయం జంక్షన్‌లో

ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని యస్.పి.జి.కష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం జంక్షన్‌లో బీట్ ద హీట్ అంశంపై ప్రతిజ్ఞ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చలివేంద్రం ప్రారంభించి, ట్రాఫిక్ పోలీసులకు హ్యాట్స్ , కూలింగ్ గ్లాసులను అందజేశారు.

లక్ష్మీనృసింహస్వామి జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనసిం హస్వామి జయంతి ఉత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు రాకతో ఆలయ ప్రాంగణం తాకిక్కిరిసి పోయింది. క్యూలుకిటకిటలా డాయి.. ప్రత్యేక దర్శనం కోసం ఐదు గంటలకు పైగానే పట్టింది.. 40 వేలకు మించి భక్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే భక్తులకు అనుగుణం గా ఎక్కడికక్కడే దాతలు సాయంతో మజ్జిగ మినరల్ వాటర్, శీతలపానీ యాలు, అన్నదానం, నీడ వసతికి షామియానాలు ఏర్పాట్లు చేశారు. చలువ పందెర్లు ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఎక్కడా ఆసౌకర్యానికి గురికాలేదు ఈ జయం తోత్సవాలకు కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రామధుసూదన్ యాదవ్‌లు హాజరై వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోని మహా అన్నదానంను ఎమ్మెల్యేలు నాగేశ్వరరావు, మాలకొండయ్యలు ప్రారంభించారు



వడ్డెర వృత్తిదారులకు రక్షణ కల్పించాలి

ఎపి వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్

ప్రజాశక్తి-నెల్లూరు

వడ్డెర వృత్తిదారులు, మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు దాడులు జరుగుతున్నాయిన వాటిని అరికట్టడానికి ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చి వడ్డెర వత్తిదారులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదాల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ డిమాండ్ చేశారు .శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభలు కోటకొండ వెంకటేష్ అధ్యక్షత నిర్వహించారు. ఈ మహాసభలకు హాజరైన గుంజి దయాకర్ మాట్లాడుతూ వత్తి రీత్యా మరణించిన వారికి రూ 25 లక్షలు ఎక్స్ గ్రేస్‌యోను ప్రభుత్వం ఇవ్వాలన్నారు. వత్తులలో నైపుణ్యత పెంచేదానికి ప్రత్యేకంగా స్కిల్ డెవలెప్‌మెంట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వత్తిదారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. చదువుకున్న యువతీ యువకులకు నిరుద్యోగ భతి ఇచ్చి ఉన్నతి చదువులు చదువుకోడానికి అవకాశం కల్పించాలని,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతీ యువకులకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి కూటమి నాయకులు ఎన్నికల సభలలో వాగ్దానాలు చేసినారని ఆ వాగ్దానాలను అమలు చేయాల్సినబాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే వడ్డెర కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు విడుదల చేసి విధులను ప్రకటించి తద్వారా వడ్డెర్ల కు వడ్డెర వత్తిదారులకు సంక్షేమ పథకాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో చేతి వత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు రజకు వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రేకులగుంట అంకయ్య ఓసిసిఐ జాతీయ ఆర్గనైజ్ సెక్రెటరీగంజి నరసింహారావు ఓసిసిఐ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు వడ్డెర వడ్డెర వత్తిదారుల సంఘం గుంజి కాసిం గుంజి వెంకటరాజు ప్రజానాట్యమండలి కళాకారులు విజయ్ కుమార్ గండవరపు శేషయ్య సురేష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుంజి దయాకర్

నూతన కమిటీ ఎన్నిక

మహాసభల సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కోటకొండ వెంకటేష్ బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు కోశాధికారిగా మళ్లీ నాగార్జున గౌరవ అధ్యక్షుడిగా మళ్లీ సీతారామయ్య గౌరు సలహాదారులుగా మద్దూరి రాంప్రసాద్ ఉపాధ్యక్షులుగా అచ్చితిరి పాలు గుంజి సుధాకర్ నంద్యాల శ్రీనివాసులు సహాయ కార్యదర్శిలుగా ఉప్పు కష్ణవేణి గుంజి శ్రీకాంత్ అచ్చి అనంతయ్య 12 మంది కమిటీ సభ్యులు,మధు, నారాయణ, వెంకటయ్య, పల్లపు రత్నం , మళ్లీ లక్ష్మి ,సుధాకర్ ,రమణయ్య, శ్రీహరి బత్తల వేణు ,సుబ్రహ్మణ్యం ,ప్రసాద్, శిరీష ఎన్నికయ్యారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం డుతుందని ఎంపిడిఒ కె నరేంద్ర దేవ్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోకూరు గ్రామ సచివాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాసాలను శుభ్రంగా ఉంచుకుంటూ పరిశుభ్రత పాటించాలని చెప్పారు. అనంతరం హాజరైన సిబ్బది చేత ప్రతిజ్ఞ చేయించారు.ఉపాధి పథకం ఎపిఒ బి దయాసాగర్, క్షేత్ర సహాయకులు నవులూరి సుబ్బానాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కందుకూరు ప్రాజెక్టు సిడిపిఒ కె శర్మిష్ట ఆదేశాల మేరకు మండలంలోని బండి వారిపాలెంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని అంగన్వాడీ సిబ్బంది నిర్వహించారు.

రాపూరు : స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం రాపూరు-మద్దెలమడుగు వద్ద ఉన్న అటవీశాఖ కార్యాలయం ఆవరణంలో వేసవి తాపన్ని తట్టుకోవడానికి స్వచ్ఛమైన మంచినీటి సుదపాయం కల్పించినట్లు రాపూరు అటవీశాఖ రేంజి అధికారి పందిళ్ల రవీంద్రబాబు తెలిపారు. వన్యప్రాణుల దాహార్తి తీర్చడం కోసం సాసర్ లో నీటి నిల్వ చేసినట్లు తెలిపారు. డిప్యూటీ రేంజి అధికారి ఖాజా రసూల్,వర ప్రసాద్,చంద్రశేఖర్, సల్మాన్ రాజ్,షఫీ,రంజీత్ కుమార్ పాల్గొన్నారు.

గుడ్లూరు : భూగర్భ జలాలు పెంచుకునేందుకు వీలుగా ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు గ్రామస్తులకు సూచించారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుంచి శనివారం ర్యాలీ నిర్వహించారు ఇంకుడు గుంత నిర్మించుకున్న వారికి వారి అకౌంట్‌లో రూ. 6 వేల నగదును జమ చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో ఇంకుడు గుంతల కోసం ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ వెంకటేశ్వర్లు ఎంఇఒ గోవర్ధన్ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



గుడ్లూరులో..

రాపూరులో వ్యక్తి దారుణ హత్య

రాపూరు : మండలంలోని వ్యక్తి దారుణ హత్య కలకలం రేపింది. రాపూరు పట్టణానికి చెందిన షేక్ షఫీ (52) కూల్ డ్రింక్ షాపు నడుపుతున్నాడు. శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో షాపు మూసీ ఇంటికి బయలుదేరారు. ఇంటికి వెళ్ళలేదు..ఎంత పొద్దుపోతున్న షఫీ ఇంటికి రాకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు రాత్రంతా గాలించారు. అయితే రాపూరు మండలంలోని తాటిపల్లి సమీపంలో షఫీ దారుణ హత్యకు గురయ్యాడు. మతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల ్,ఆత్మకూరు,రాపూరు సీఐలు గంగాధర్, సత్యనారాయణ,కండలేరు ఎస్ఐ రామకష్ణ,డాగ్ చేరుకుని పరిశీలించారు. షఫీ ఎలా హత్యకు గురయ్యాడు.. కారణాలేమిటనే దానిపై పోలీసులు ఆరాతీస్తున్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

త్రివిధ దళాలకు సెల్యూట్..

ప్రజాశక్తి-కందుకూరు

ఆపరేషన్ సింధూర్ చేపట్టి ముష్కర పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పిన భారత సైనికదళాల శౌర్య పరాక్రమాలకు సెల్యూట్ అని కందుకూరు ఎంయల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో ఏరిపారేయటానికి ఎన్ డి ఏ ప్రభుత్వం ఏ చర్య తీసుకున్న యావత్ దేశం మద్దతుగా నిలుస్తుంద నాగేశ్వరరావు చెప్పారు .ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా కందుకూరు పట్టణంలో శనివారం సాయంత్రం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో భారీ జాతీయ జెండా తో ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి ర్యాలీగా అంకమ్మ గుడి, పోస్ట్ ఆఫీస్ సెంటర్, అంబేద్కర్ కూడలి మీదగా ఆర్టీవో ఆఫీస్ వరకు ర్యాలీ కొనసాగింది. ఎంఎల్ఎతోపాటు పాటు ర్యాలీలో పాల్గొన్న ప్రజలు 120 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీలో ముందుకు సాగారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ తిరంగా ర్యాలీ చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశం ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైన్యానికి కతజ్ఞతలు తెలుపుతూ ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయంతో దేశ భద్రతపై ప్రజలకు నమ్మకం బలపడిందన్నారు.అనంతరం ఆర్డిఓ ఆఫీస్ వద్ద అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కు అశ్రునివాళి అర్పించారు.. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిటికిటి వెంకటేశ్వర్లు కందుకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, మన్నేపల్లి వరప్రసాద్, జొన్నాదుల రాఘవయ్య, ఉన్నం భాస్కరరావు, జనసేన నాయకులు మదన్, హరిని ప్రజా వైద్యశాల డాక్టర్ మల్లికార్జున, టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, షేక్ రూబీ, షేక్ సలాం, కొత్తూరు వెంకట సుధాకర్, చక్క కేశవులు ఉన్నారు.




నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : రైల్వే స్టేషన్ నుంచి రైలు దిగి ఆత్మకూరు బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తున్న శెనగవీర రాగవయ్యను సింహపురి హోటల్ సమీపంలో కొంత మంది అడ్డగించి, కత్తితో చంపుతామని బెదిరించి అతని వద్ద నుంచి నగదు తీసుకోని పారిపోయిన షేక్ నవాజ్, షేక్ షాహుల్ , షేక్ అబ్దుల్ అజీజ్, బీమవరపు భాస్కర్, ఇద్దరు బాలనేరస్తులను మొత్తం ఆరు మంది నిందితులను సంతపేట పోలీసులు అరెస్టు చేసినట్లు సిఐ జి.దశరధరామారావు తెలిపారు. శనివారం సంతపేట పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 14న తెల్లవారుజామున ట్రైను దిగి ఆత్మకూరు బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తున్న శెనగవీర రాగవయ్యను కత్తితో చంపుతామని బెదించి డబ్బులు తీసుకోని వెళ్లినట్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా సంతపేట పోలీసు స్టేషన్ సిఐ జి.దశరదరామరావు, ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది సాంకేతిక ఆధారంగా నిందితులను నగరంలోని సింహపురి బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ. వెయ్యి నలుగురు నిందితులను కోర్టుకు, ఇద్దరు బాలనేరస్థులను జువనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరు పరిచినట్లు తెలిపారు.

జనసేన కిట్లు పంపిణీ

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లను అపార్టీ నాయకులు ఆలా శివ నేతత్వంలో మిట్టపాలెం లో 60 మంది జనసేన పార్టీ సభ్యులకు కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ సభ్యత్వం కిట్లు ద్వారా పలు రకాల ప్రమాద బీమాలు కు అర్హులుగా నమోదు కాపాడతారని నాయకులు ఆల శివ తెలిపారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ కిట్లను పంపిణీ చేశారు. జనసేన మండల నాయకులు సన్నీ శెట్టి గిరిబాబు .కొట్టే పుల్లయ్య మొగులశెట్టి రాజా. కొలకలూరి ఆమోస్ అఖిల గుంట రంగ సాయి వంశీ మహేంద్ర,యువ రాజా .గుడ్లూరు జనసేన వీర మహిళ సన్నిశెట్టి జాహ్నవి ప్రవల్లిక పాల్గొన్నారు.



విద్యుత్ బిల్లులపై క్యూఆర్ కోడ్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతి విద్యుత్ బిల్లులోను క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటుందని, వినియోగదారుడు దాన్ని స్కాన్ చేసి సంస్థకు నగదు చెల్లించవచ్చుని, దీనిపై వినియోగదారులకు అవగాహనా కల్పించాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. శనివారం విద్యుత్తు భవన్‌లో నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులు తో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారుఎస్ఇ మాట్లాడారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

-కందుకూరు : పాలూరులో ప్రకతి వ్యవసాయంపై శనివారం రైతులకి అవగాహన కల్పించే గ్రామసభ టిడిపి అధ్యక్షుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. రైతు సేవా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. వ మండల అధికారి ధనమ్మ, మాధవరావు, ఇంటర్ లెవెల్ ఐ సి ఆర్ పి లు హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఐ సి ఆర్ పి హేమ యానిమేటర్ శిరీష సమావేశంలో ఉన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవడం సరికాదు : కెవిపిఎస్

దప్పళంపాడులో దళితులకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

దప్పళంపాడులో దళితుల కోసం కేటాయించిన స్థలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవడం అంటే సాంఘిక బహిష్కరణగానే భావించాల్సి ఉంటుందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నేలపాటి రఘురామయ్య, ఆలూరి తిరుపాల్, ఆత్మకూరి నాగయ్య పేర్కొన్నారు. వెంటనే విగ్రహాల ఏర్పాటుకు, ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. శనివారం గుడ్లూరు మండలం, దప్ప ళం పాడు గ్రామంలో, సాంఘిక బహిష్కరణకు గురి అయిన దళితులను కెవిపిఎస్ జిల్లా కమిటీ, గుడ్లూరు మండల కమిటీ నాయకులు సందర్శించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ దళితులకు కేటాయించిన స్థలంలో విగ్రహాలు ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి, విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ స్థలంలో తాము మంచినీటి పథకం ఆరో ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటామని, ఎప్పుడైనా తమకు అగ్రవర్ణాల నుండి, సాంఘిక బహిష్కరణ జరుగుతుందనే భయం ఉందని దళిత కాలనీవాసులు కెవిపిఎస్ నాయకుల ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో తాము సాంఘిక బహిష్కరణకు గురి అయిన సందర్భంలో, మిగతా గ్రామాల పెత్తందారులు తమకు మంచి నీళ్ల ఇవ్వకుండా నిరాకరించారని, అందుకే తాము మంచినీటి ఆర్ఓ ప్లాంటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ విగ్రహాలు, కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. వాటిని అడ్డుకుంటున్నారని జడ బ్రహ్మయ్య, జడ సుధాకర్, జడ యేసు, చెరుకూరి భార్గవి, మహాలక్ష్మి, కెవిపిఎస్ నాయకులకు వివరించారు. భవిష్యత్తులో దళితులపై, ఇలాంటి దురాగతాలు జరక్కుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నేలపాటి రఘురామయ్య, ఆలూరి తిరుపాలు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి నాగయ్య, రైతు సంఘం గుడ్లూరు మండల అధ్యక్షులు ధామ కష్ణయ్య, దళిత నాయకులు మిన్నెం రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య ఉన్నారు.



వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు భాగంగా శనివారం విద్యార్థులతో ముందుగా స్టోరీ బుక్స్ చదివించారు. ఇంగ్లీష్ పోయెమ్స్ చెప్పించారు. ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి ప్రతి ఒక్క కథల పుస్తకం చదవాలని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.



650 వాణిజ్య సముదాయాలు నిర్మిస్తాం..

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపాలిటీలోని రోడ్డు మార్జిన్ వ్యాపారుల కోసం ఒకే డిజైన్‌తో 650 వ్యాపార వాణిజ్య సముదాయాలు నిర్మిస్తామని, వాళ్ళ జీవితాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని ఎం.ఎల్.ఏ. కావ్య వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం వెంగళరావు నగర్‌లో ఉదయగిరి రోడ్డులో ని వై. ఎస్. ఆర్. కాంస్య విగ్రహం ఎదుట, రోడ్డుకు దక్షిణంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన 6 దుకాణాలతో కూడిన వ్యాపార వాణిజ్య సముదాయాన్ని, ఆయన శిలాఫలకం ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ శ్రీ. శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎం.ఎల్.ఏ. క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఈ సభలో టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబూరావు, బీజేపీ నాయకులు మండ కిరణ్, బ్రహ్మానందం, వార్డు ఇన్‌ఛార్జులు, నాయకులు తదితరులున్నారు.



కావలివాసికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కావలి : కావలికి చెందిన కుమారి తొట్టెంపూడి కావ్య శుక్రవారం బెంగుళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం (గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం) నుండి డాక్టరేట్ అందుకున్నారు. అదే విశ్వ విద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన కావ్య, జన్యు శాస్త్రం, మొక్కలపెంపకం విభాగంలో డాక్టరేట్‌ను కర్ణాటక రాష్ట్ర గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్ నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు యన్ చలువరాయస్వామి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి సురేశ, ఇస్రో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.యస్ అవస్థి, డీన్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ డాక్టర్ కె సి నారాయణ స్వామి పాల్గొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తగా, రైతుల సంక్షేమానికి కృషి చేయడమే లక్ష్యంగా, ఈ రంగంలో డాక్టరేట్ పొందానని కుమారి తొట్టెంపూడి కావ్య పేర్కొన్నారు. తన తండ్రి, అన్నపూర్ణ క్లాత్ మార్కెట్‌లో వస్త్రవ్యాపారం చేస్తున్న, తొట్టెంపూడి ప్రసాద రావు, తన తాతయ్య జి. జయ రామయ్య ప్రకాశం జిల్లాలో విద్యాకేత్రం, పలు విద్యా సంస్థలు నిర్వహిస్తున్నారు. వారి ఆకాంక్ష మేరకు తాను సాఫ్ట్‌వేర్ రంగం లేదా వైద్యరంగాన్ని కాకుండా వ్యవసాయ శాస్త్రవేత్తగా రైతులకు, వ్యవసాయ రంగానికి తనవంతు సహకారం అందించాలని ఈ రంగాన్ని ఎంచుకున్నానన్నారు. ప్రస్తుతం బాపట్లలోని ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో టీచింగ్ అసోసియేట్‌గా పనిచేస్తున్నానని, మరింత మంది వ్యవసాయ శాస్త్రవేత్తలను దేశానికి అందించడమే తన లక్ష్యం న్నారు. తన లక్ష్యసాధనకు సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అధ్యాపకుడికి పిహెచ్‌డి ప్రదానం



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో శాఖ సీనియర్ అధ్యాపకునిగా పనిచేస్తున్న మొగిలిగుండ్ల కొండయ్యకు జెఎన్‌టియు కాకినాడ వారు పిహెచ్‌డిని అవార్డు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిపిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండయ్య జెఎన్‌టియు కె యూనివర్సిటీ వారు "ఎఫెక్టివ్ స్పెక్ట్రమ్ యుటిలైజేషన్ ఇన్ మాసివ్ ఎంఐఎంఒ సిస్టమ్స్ త్రు ఆప్టిమల్ పవర్ అలోకేషన్" అనే పరిశోధన మీద రీసెర్చ్ చేసినందుకు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం సాయంత్రం పిహెచ్‌డి గ్రహీతను అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. పిహెచ్‌డి గ్రహీతను ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా ఎన్ఐటి వరంగల్ ఇసిఇ డిపార్ట్‌మెంట్ నుండి ప్రొఫెసర్ పని చేస్తున్న ప్రొఫెసర్ ఎస్.అనూరాధ, ఇంటర్నల్ గైడ్ విజ్ఞాన్ నిర్మాణ ఇంజనీరింగ్ కాలేజ్, విజయవాడ కళాశాలలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న ప్రొఫెసర్ ఎం.వద్యు గైడెన్స్‌లో పరిశోధన చేసి పిహెచ్‌డిని పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇసిఇ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు పిహెచ్‌డి గ్రహీత కొండయ్యను అభినందించారు.

మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక పడుగుపాడు సహకార సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వాసన్ ఐ కేర్, మెడికవర్, సెవన్ హిల్స్ దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో మూడు ఆస్పత్రులకు సంబంధించిన వైద్యులు పాల్గొని 179 మందికి పైగా రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని చక్కగా నిర్వహించిన పర్సన్ ఇన్‌ఛార్జ్ సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డివిజనల్ కోపరేటివ్ అధికారి తిరుపాల్‌రెడ్డి, ఎన్‌డిఎల్‌సి సుభాషిణి, సొసైటీ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని జిల్లా కోఆపరేటివ్ అధికారి గురప్ప పిలుపునిచ్చారు.

ఘనంగా తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-కోవూరు : ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల పతాకాలు చేతబట్టి కోవూరు బజారు సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సాగిన తిరంగా ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తిని చాటారు. గగనతల యుద్ధంలో పాకిస్తాన్ వెన్ను విరిచిన దేశ సైనికుల శౌర్య పరాక్రమాలు ప్రశంసించదగినవిగా హోరెత్తించారు. ఈ సందర్భంగా దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగాలను బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, వీరేంద్ర నాయుడు, ఇంతా మల్లారెడ్డి కొనియాడారు.

రూరల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు

వీ
క్ష
ణం

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజక వర్గం ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాష్ట్రంలో ఏ శాసనసభ్యుడు చేయని విధంగా విభిన్న రీతిలో అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. మూడు సార్లు రూరల్ నియోజకవర్గంలో శాసనసభ్యుడిగా ఎన్నికైన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒకే రోజు 105 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తి చేస్తు ప్రజలకు మరింత దగ్గర అవుతున్నారు. కార్మిక సంఘాల ఉమ్మడి హక్కులు సాధించుకునేందుకు మే 20వ తేదీన నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తాత్కాలికంగా వాయిదాపడింది. దేశంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో కార్మిక సంఘాలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ముందుగా తీసుకున్న నిర్ణయం ప్రకారం మే 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నాయి. అదే సమయంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేసేందుకు సమయం మరింత ఏర్పడిందని, దానిని కార్మిక సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలకు చెందిన కార్మికులను ఆయా సంఘాలు నేరుగా కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించి చైతన్య పరచాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యమాలపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం పోలీసులకు సూచనలు చేసింది. కూటమి ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరుపట్ల కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ పోలీసు కేసులకు బెదిరేది లేదని, దేనికైనా తాను సిద్ధమని ప్రభుత్వానికి, పోలీసులకు బహిరంగ సవాల్ విసిరారు. ఈ వ్యవహారం లీగల్ రూపం దాల్చడంతో ఉగాది పండుగ, మనుమడి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకంటూ హైదరాబాదుకు మకాం మార్చేశారు. అక్కడ నుంచి వైసిపి నాయకులు, జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం పలుమార్లు కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు బెయిల్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పడంతో ఆజ్ఞాతంలోనే ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడం కుదరదని కోర్టు తీర్పు ప్రకటించింది. కోర్టు తీసుకున్న నిర్ణయంతో కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోతారా.. లేక పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్ళిపోతారా అన్న అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

పలుచోట్ల 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్, సిబ్బంది చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. వేసవి కాలంలో పంచాయతీ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ వారు పశువులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసి నీటిని నింపాలన్నారు. అలాగే కార్యాలయంలో ఆవరణలో చెట్లను నాటారు. ప్రతి మూడవ శనివారం పరిసరాలను శుభ్రం చేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. వైద్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. గత నాలుగు నెలల నుండి వైద్య సిబ్బందితో కలిసి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నా మన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవా లని, పనులకు వెళ్లిన వారు ఉదయం 11గంటలకు పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతకు మజ్జిగా, మంచినీరు ఎక్కువగా తీసుకోవా లని, తెల్లనివలుచటి వస్త్రాలను ధరించాల న్నారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే ఆస్పత్రికి తీసుకు వస్తే చికిత్స అందిస్తామ న్నారు. ఎపిఒ, ఎపిఎం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రోజురోజుకు పెరుగుతున్న ఎండలకు తగు జాగ్రత్తలు పాటించాలని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం లో స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం కమిషనర్ డి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు మండుతున్న ఎండలకు అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, ఎ యరటపల్లి సుకుమార్ రెడ్డి, పటాన్ నసీన్ నగర ,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద సిఇఒ దస్తగిరి స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార సంఘం అధికారి గురప్ప పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిసిఒ గురప్ప మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా బీట్ ద హీట్ అనే కార్యక్రమంలో భాగంగా వేసవి తాపం తగ్గించేందుకు జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంగం సొసైటీను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో సంగం సొసైటీ మంచి ప్రగతిని సాధించిందన్నారు. సంగం సొసైటీ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షాలెట్, కావలి డివిజన్ సహకార సంఘం అధికారి తిరుపాల్ రెడ్డి, సబ్ డివిజనల్ అధికారి సుభాషిని సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతినెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర (బీట్ ది హీట్) కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల ఆవరణలో సమావేశమై స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, వేసవి వడ గాడ్పుల వల్ల కలిగే అనర్థాలకు సంబంధించిన నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగి స్తూ ఎండల తీవ్రతను తట్టుకోవడా నికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి, కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు చలి వేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనతా పేట సచివాలయం హెల్త్ సెక్రటరీ ఎం.సుహాసిని మాట్లాడుతూ ఎండతీవ్రత – తగు జాగ్రత్తలు – ఆరోగ్య సంరక్షణ గురించి వివరించి, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందరికీ పంచారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.నాగేశ్వర రావు అందరితో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యా ద్రి, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ వసుంధరా దేవి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆయుబ్ అహ్మద్, అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భం గా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పా ండెంట్ వి.సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయతీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర పైన అధికారులు ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని పరిసరాలు పచ్చదనం గా ఉంచాలని ప్రజలందరూ కోరారు. ఈ కార్యక్రమం పంచాయతీ సర్పంచి పంచాయతీ ఇఒ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన సృజన యుపిఆర్‌డి శ్రీనివాసులు, సచివాల యం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : ఎండల నుండి ప్రతి ఒక్కరూ రక్షణ పొందాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ తన్నీరు లక్ష్మణ్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రొహిబిషన్ కార్యాలయంలో బీట్ ది హీట్ కార్యక్రమంను సిబ్బందితో సిఐ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో ప్రతి నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల నుండి బీట్ ది హీట్ కార్యక్రమంలో భాగంగా ఎండలను పారద్రోలండి అనే ఈ కార్యక్రమంను కార్యాలయ సిబ్బందితో కార్యాలయ ఆవరణం లో శుభ్రపరిచి అనంతరం ఎండల్లో తీసుకో వాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. సిఐ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో కార్యాలయంలోని అధికారులు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్రలో భాగంగా కార్యాలయంలోని చెత్తా చెదారాన్ని పూర్తిగా తొలగించారు. కార్యక్రమంలో ఆర్.ఐ. మస్తాన్ వలీ, విఆర్ఒలు, ఎఎస్ఒ.కర్ణం రాజేంద్రప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని పంచాయతీరాజ్ ఆత్మకూరు సబ్ డివిజన్ డిఇ ఏడుకొండలు ఆధ్వర్యంలో శనివారం సిబ్బందితో కలిసి మొక్కల నాటారు. ఆఫీసు కార్యాలయాన్ని శుభ్రపరచి చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఖాదర్ మస్తాన్, సీనియర్ అసిస్టెంట్ గౌస్ బాషా, జూనియర్ అసిస్టెంట్ సంపూర్ణ, పిఐయు డిపార్ట్మెంట్ ఏఈలు, మల్లికార్జున, మావిక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి కోవూరు : స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో మూడవ శనివారం మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ఆయా పంచాయతీల్లో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి మాట్లా డారు. మూడవ శనివారం కార్యక్రమంలో తప్పనిసరిగా అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వం ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లోని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ప్రతిఎకరాకూ సాగునీరందిస్తాం..

ప్రజాశక్తి-విడవలూరు

ఒక్కఎకరా కూడా ఎండకుండా సాగునీరు అందిస్తామని ఈస్ట్రన్ ఛానల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి తెలియజేవారు. విడవలూరు మండలంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందజేసి ఒక్క ఎకరా కూడా ఎండకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. విడవలూరు రైతాంగానికి సాగునీరు అందించే ప్రధాన కాలవను ఇరిగేషన్ డిఇ పెంచలయ్యతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సాగునీరు విడుదల సకాలంలో చేయకపోవడంతో చివరి ఆయికట్టుదారులు ఇబ్బందులు పడ్డారన్నారు. అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా 14 మైళ్ళ నుంచి 19 వరకు పూర్తిస్థాయిలో కాలువలో ఉన్న అడ్డంకులు తొలగించి చివర ఆయకట్టు వరకు సాగునీరం దించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ ఎఇ సురేష్, ఐసిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యంరెడ్డి పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫారం ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జక్కపల్లి గూడూరు పంచాయతీలోని నీటి అవసరాలకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫారం చెడిపోవడంతో గ్రామ వైసిపి సీనియర్ నాయకులు, సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫారం చెడిపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతూ ఉండడంతో సమస్యను సంబంధిత ఎలక్ట్రికల్ ఎఇ జడరాయ తెలపడంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించారని తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో తనను సర్పంచిగా ఎన్నుకున్నారని, గ్రామంలో ఏ సమస్య ఉన్న త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండల వైసిపి కార్యాలయాన్ని శనివారం స్థానిక పాటూరు రోడ్డులో మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఆయన స్థానిక పాటూరు రోడ్డులో ఉన్న రాజరాజేశ్వరి గుడిలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి పార్టీ కార్యాలయం వరకు పూలవర్షం కురిపిస్తూ బ్యాండ్ మేళం మధ్య పార్టీ కార్యాలయం వరకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలోని ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు తమ నాయకులు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారన్నారు. ఇచ్చిన ఆరు హామీలను మరిచిపోయి సంవత్సర కాలం అయిందని, అసలు ఆ హామీలు నెరవేరుస్తారో లేదో ప్రజలకు తెలియడం లేదన్నారు. ఒకవైపు పింఛన్ పెంచినట్లే పెంచి లక్షల పైగా అనర్హుల వేటుతో తొలగిస్తుందన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా ప్రజలను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. జమిలీ ఎన్నికలు జరిగినా, సాధారణ ఎన్నికలు జరిగినా మరలా ఈ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలించడం ఖాయమని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. యువకుడు ఆనూర్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడుగా చురుకుగా పనిచేస్తున్నారని, ఆయనకు కోవూరు మండలంలోని పార్టీ నాయకులు అంతా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, ఎపి డిఎల్‌డిఎ చైర్మన్ జి.విజయకుమార్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, తుమ్మల లక్ష్మయ్య, పార్టీ నాయకులు మాబాషా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పడుగుపాడు సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, సీనియర్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, జుబేర్, ఉదయభాస్కర్, మీరారెడ్డి, శివకుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జిల్లా యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, గాజుల మల్లికార్జునరావు, చిరంజీవి, ప్రసాద్, ఐదు మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులు ఉన్నారు.

నేడు తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా భారత రక్షణ దళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ ఆత్మకూరులో ఆదివారం సాయంత్రం 4 గంటలకు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గంలోని కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుండి తిరంగా యాత్ర సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై పట్టణంలోని సోమశిల రోడ్ జంక్షన్ బి ఎస్ ఆర్ సెంటర్, మున్సిపల్ బస్టాండ్, సత్రం సెంటర్ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాడిన సైనికులకు అండగా ఉంటామని భరోసానిస్తూ ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రెండో పంటకు నీరు విడుదల

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కండ్ల గుంట.మధుబాబు నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు చేతుల మీదగా శనివారం నీటిని విడుదల చేశారు. కావలి కాలువ 30 కిమీ వద్ద ఎస్విపిఎం కాలువకు 180 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడు మాట్లాడుతూ కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో గెలిచిన మొదటి ఏడాదే రెండవ పంటకు నీరు ఇవ్వడం చరిత్ర అని అన్నారు. కావలి కాలువ 7 సంవత్సరాలుగా పూడికతీయక నీరు చివరి వరకు రావడం కష్టతరంగా ఉండేదని, ఎంఎలఎ కావ్య క్రిష్ణారెడ్డి సహకారంతో కాలువ పని పూర్తి చేసుకొని కావలి కాలువ, అన్ని సబ్ కాలువలకు నీటి విడుదల చేయడంపై ఎంఎల్ఎకు అభినందనలు



నీరు విడుదల చేస్తున్న మధుబాబునాయుడు

తెలుపుతున్నామన్నారు. నీటి సంఘం అధ్యక్షులు, రైతు నాయకులు ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఇలు సత్య ప్రసాద్, శరత్ కుమార్, నీటిసంఘం అధ్యక్షులు యత్రం వెంకటేశ్వర్లు రెడ్డి, కృష్ణారెడ్డి, రమణయ్య, శ్రీహరి, వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, చిన్న రైతు నాయకులు, ఎఇలు నాగార్జున, మాధవ రావు, గిరికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి కోవూరు

కోవూరు మండలం పాటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్త్రీ, పురుషుల, మిక్స్‌డ్ టార్గెట్ బాల్ ఛాంపియన్‌షిప్ 2025–26 శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ క్రీడా సంబరానికి టార్గెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు నిలకడగా పతకాలు సాధిస్తూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రశంసించారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా ఉందని గుర్తుచేస్తూ, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచినట్లయితే భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఆయన ఆకాంక్షించారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భీమతాటి వెంకటరమణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో టార్గెట్ బాల్ క్రీడ అభివృద్ధికి తమవంతు సహకారం



ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడాకారులందరూ క్రమశిక్షణతో, పోరాట స్ఫూర్తితో ఆడాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బట్టా పాల్ విల్సన్, జాయింట్ సెక్రటరీ పులివెందుల మల్లికార్జున రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎన్ వెంకటేష్, సీనియర్ నాయకులు పర్వతారెడ్డి, జనార్ధన్ రెడ్డి, హిందీ పండితులు కోవూరు కాలేబు, సీనియర్ క్రీడాకారులు సజ్జా మల్లికార్జున్, రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ క్రీడాకారులకు ఒక చక్కటి వేదికను అందిస్తుందని అతిథులందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారులంతా స్ఫూర్తిదాయకమైన ప్రదర్శన కనబరచాలని వారు ఆకాంక్షించారు.

అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని పెళ్లకూరు కాలనీ దగ్గర ఉన్న పాత ఇనుప సామాన్ల గోదాములో శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అది అర్ధరాత్రి కావడం చుట్టుపక్కల ఎవ్వరు లేకపోవడం వాటిని ఆర్పడంలో కొంత జాప్యం జరిగింది. ఆ సమయంలో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పర్యవేక్షణలో ఫైర్ ఆఫీసర్ వేణుగోపాల్ సూచనలతో తెల్లవారుజామున మూడు గంటలకు మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఆ సమయంలో విద్యుత్ శాఖ వారి జాగ్రత్త వల్ల పెద్ద ప్రమాణాలు జరగకుండా ముందస్తుగా ఎక్కడికక్కడ విద్యుత్తును నిలిపివేసి మంటలను ఆర్పేందుకు నీటి కోసం ప్రత్యేకంగా విద్యుత్ పునరుద్ధరించి మంటలను ఆర్పేందులో కీలకపాత్ర పోషించిన ఫైర్స్ సిబ్బంది విద్యుత్ శాఖ, కోవూరు పోలీసు వారిని స్థానికులు అభినందించారు.

21వ తేదీ నుంచి ఉత్సవాలు

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండలం వెంకటంపేటలో శ్రీ వీరాంజనేయ స్వామి మహోత్సవాలు 21వ తేదీ నుంచి మూడు రోజులు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు మాదిరాజు శ్రీరామచంద్ర హనుమత్ ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. 21న స్వామివారికి గణపతి, కలశ, సహస్రనామ పూజలు చేస్తామన్నారు. 22న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు జరుగుతాయన్నారు. 23న శ్రీ వీరాంజ నేయ స్వామి గ్రామోత్సవం ఉంటుంద న్నారు. చుట్టూ పక్కల గ్రామస్థులు అందరూ పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకోవాలని తెలిపారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బోయిల్ల పద్మజా రెడ్డి అధ్యక్షతన తహశీల్దారు శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిడిఒ ప్రసాద్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా యుద్ధంలో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోని వివిధ రకాల పథకాల గురించి సవివరంగా ఎంపిటిసిలకు, సర్పంచులకు సవివరంగా తెలియజేశారు. ఈ సమావేశానికి గైర్హాజరైన ఆరోగ్య శాఖ వారికి మెమో జారీ చేయాల్సిందిగా ఎంపిపి ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ సంబంధించిన అధికారి రాలేదని మూడు నెలలకు ఓసారి జరిగే జనరల్ బాడీ మీటింగ్ కూడా రాలేదని తీవ్ర అసహనానికి గురయ్యారు. పలువురు పత్రిక విలేకరులు మాట్లాడుతూ గ్రామాలలో చాలా చోట్ల చేతిపంపులు పనిచేయడం లేదని, తెలిపారు. అనుమసముద్రం పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏరియా మొత్తం వీధిలైట్లు లేవని విలేకరులు అడుగగా దానికి సమాధానంగా అది కొత్తగా లైన్లు వేయాలని ఒక వారంలో వేయిస్తామని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో వీధిలైట్లు యదేచ్ఛగా రాత్రి పగలు అని లేకుండా వెలుగుతున్నాయని అడుగగా దానికి పంచాయతీ ఇఒపి4ఆర్‌డి, పంచాయతీ సెక్రటరీలు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎఎస్‌పేటలో పారిశుధ్యం మెరుగుపరచాలని




మొక్కను నాటుతున్న దృశ్యం

చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన ముఖ్యంగా దర్గా సెంటర్లో మహల్ సెంటర్లో ఎక్కడ చెత్త అక్కడే ఉన్నాయని అడుగగా రేపేక్లీన్ చేస్తామని పంచాయతీ కార్యదర్శి షరీఫ్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఎక్కడ ఏ సమస్య ఎదురైనా తమకు ఫోన్ చేస్తే, సత్వరమే వాటి సమస్యల పట్ల చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో పంచాయతీ కార్యదర్శులు సిక్స్ ప్లస్ వన్ మాత్రమే ఉన్నారని, వివిధ సర్వేల్లో వారు నిమగ్నమై ఉన్నారని, అయినప్పటికీ వారు విధులలో సక్రమంగా నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. చివరగా స్వచ్ఛ ఆంధ్ర – బీట్ ద హీట్ ప్రోగ్రాంలో భాగంగా మండల ప్రజా పరిషత్ ఆఫీసు ఆవరణలో రెండు చెట్లను నాటారు. వేసవికాలంలో ఎండ నుంచి ప్రజలు తప్పించుకోవడానికి మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆరు బయట తిరగకుండా ఉండడం, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే టోపీలను ధరించి తిరగడంం చేయాలని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసి, సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు సంధాని భాషా, మండలంలోని సర్పంచులందరూ, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పలువురు నేతలు పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట : కోవూరుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు నాటకరాణి భాస్కర్ తండ్రి నాటకరాణి అంజయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి స్వగృహంలో కన్నుమూశారు. శనివారం టిడిపి బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎల్.సుధీర్ బాబు, రామ్మోహన్‌రెడ్డి, ఎల్.మాధవరావు, కాంట్రా రఘురాం నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, రఫీ యువత నాయకులు పైడి హర్ష, ఎల్ ,కిషోర్ బాబు ధన్యాసి శ్రీధర్, పొట్టేళ్ల హరిబాబు, నాయకులు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నాటకరాణి అంజయ్య లేని లోటు ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేనిదని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



బాలికల సాధికారతే అందరి బాధ్యత

ప్రజాశక్తి-వరికుంటపాడు : కిషోర్ బాలికల సాధికారత అందరి బాధ్యత అని విరువూరు పంచాయతీ కార్యదర్శులు ఇంతియాజ్ బేగం, డేగ శీను, సచివాలయ మహిళా పోలీస్ కైరున్‌బీ అన్నారు. మండలంలోని విరువూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికల వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మహిళా విద్యార్థినులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం వల్ల లక్ష్యాలను సాధించుకోవచ్చున్నారు. బాలల హక్కులు రక్షణ చట్టం గురించి వివరించారు. సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత వివిధ సమస్యలను ఎదుర్కోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

నీళ్ల తొట్టెలు ఏర్పాటు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని కొండాపురం రోడ్డు వెంకన్నపాలెం, లక్ష్మీపురం గ్రామంలో శనివారం నీటి తొట్లను ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మూగ జీవాలకు దాహార్తి తీర్చేందుకే ఒక్కొక్క నీటితొట్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.31వేలు కేటాయిందన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణా రెడ్డి సర్పంచ్, వార్డు మెంబర్లు తదితరులున్నారు.

హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఆరోగ్యవంతమైన సమాజం, దుష్ప్రభావాలు లేని వైద్యం హోమియోపతి లక్ష్యమని ప్రభుత్వ హోమియో వైద్యురాలు జి.జ్ఞాన ప్రసూన అన్నారు. నగర పంచాయతీలోని శాఖా గ్రంథాలయంలో శనివారం హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు, జీవనశైలిని మార్చుకోవడం ద్వారా అదుపు ఉంటుందన్నారు.